₹ 30
జూన్ - 2021

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక

DECCAN LAND, HYDERABAD
106





- కులవృత్తుల నైపుణ్యం ప్రగతికి సోపానం
- ప్రఖ్యాత వైరాలజిస్టు పీటర్ పయట్
- ప్రకృతి మనల్ని ఈ సృష్టినుంచి తొలగిస్తుందా?
- ఆవరణ వ్యవస్థల పునరుద్ధరణ



ISSN 2581-3188




# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 9 సంచిక: 10 పేజీలు: 60

జూన్ - 2021



సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
editordeccan@gmail.com

సహాయ సంపాదకులు
**కట్టా ప్రభాకర్**

సర్క్యులేషన్
**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు
**సయ్యద్ ఖైజర్ భాష**
9030626288

ఫొటోగ్రాఫర్
**టి.స్వామి**
8374995555

కవర్‌పేజీ
**ముత్యాల**

చిత్రాలు
**కూరెళ్ల శ్రీనివాస్**



layout & composing @
CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS
అజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా

RESOURCE CENTRE
DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, Sl.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288 Fax. 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com



**కృతజ్ఞతలు**
దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు
సలహాలు, సూచనలు అందించిన
వివిధ రంగాల నిపుణులకు మా కృతజ్ఞతలు.


## లోపలి పేజీల్లో...




తోటపల్లి సుబ్రహ్మణ్యం ........ జి. వెంకట రామారావు ........ 6
ప్రకృతితో చెలిమి చేద్దాం.... (ఎడిటోరియల్) ........ ఎం. వేదకుమార్ ........ 7
బ్రిటీష్ సైన్యాన్ని ఓడించిన ప్రిన్స్ ముబారిజుద్దౌలా! ........ సంగిశెట్టి శ్రీనివాస్ ........ 9
నా 'మాల్గుడి డేస్' అలియాబాద్ దర్వాజా ........ పరవస్తు లోకేశ్వర్ ........ 11
ప్రకృతి మనల్ని ఈ సృష్టి నుంచి తొలగించే ప్రయత్నం? ........ ప్రీతాజీ ........ 14
అవరణ వ్యవస్థల పునరుద్ధరణ - అవగాహన చైతన్యం ........ డా॥ ఆర్. సీతారామారావు ........ 15
చిన్నారులను కాటేస్తున్న కరోనా ........ డెస్క్ ........ 18
విరియాల కామసాని గూడూరు ........ ఈమని శివనాగిరెడ్డి ........ 19
నిర్మల్‌లో ఫిరంగీల తయారి కేంద్రాలు ........ తుమ్మల దేవరావ్ ........ 23
పంచభూతాల వల్లే మానవ మనుగడ సాధ్యం ........ ఎసికె. శ్రీహరి ........ 25
కులవృత్తుల నైపుణ్యం ప్రగతికి సోపానం ........ కట్టా ప్రభాకర్ ........ 27
ముత్యాలకు కేరాఫ్ హైదరాబాద్ ........ సువేగా ........ 37
ప్రఖ్యాత నైరాలజిస్టు పీటర్ పయట్ కోవిడ్ అనుభవాలు ... మంగారి రాజేందర్ (జింబో) ........ 39
దేవునిగుట్టమీద దేవుడెవరు? ........ శ్రీరామోజు హరగోపాల్ ........ 41
భూగోళంకు సహజ కవచకుండలాలు! - 10 ........ డా॥ లచ్చయ్య గాండ్ల ........ 47
తానొకటి తలిస్తే ........ తిరునగరి మురళీధర్ ........ 51
లాభసాటి పాడి పరిశ్రమ నిర్వహణ ........ అనబోయిన స్వామి ........ 53
ఇద్దరు పిల్లలు ........ రాచకొండ విశ్వనాథశాస్త్రి ........ 56


'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను పర్యావరణ, వారసత్వ సంపద, జీవవైవిధ్య అభిప్రాయ వేదికగా, రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# ఆవరణ వ్యవస్థల పునరుద్ధరణ – అవగాహనా చైతన్యం

రాచెల్ కార్సన్ తన 'సైలెంట్ స్ప్రింగ్' అనే గ్రంథంలో మూడవ అధ్యాయం పేరు 'Elixirs of Death'. ప్రపంచ చరిత్రలో ప్రతి మనిషీ రసాయనిక పదార్థాల సంబంధంలోకి వచ్చాడని, గర్భస్థ శిశువు మొదలుకొని మరణం వరకు ఈ రసాయనాల ప్రభావానికి గురికాకుండా వుండటం దాదావు సాధ్యం కాదంటుంది. రసాయనిక పదార్థాలు క్రిమి, కీటక నాశినులుగా మనకు ఇంచుమించు రెండవ ప్రపంచ యుద్ధకాలం నుండి వినియోగంలోకి వచ్చాయి. కృత్రిమ రసాయనాలు సజీవ, నిర్జీవ ప్రపంచం అంతటా పంచబడి ఉన్నాయని అంటుంది. అవి ప్రధాన జీవనదీ వ్యవస్థలు మొదలుకొని భూగర్భ జలాల నీటి పాయలలోకి భూమి ద్వారానే ప్రవహిస్తున్నాయని పేర్కొంటుంది. ఈ రసాయన అవశేషాలు భూమిలోకి, చేపలు, పక్షులు, సరీసృపాలు, పెంపుడు జంతువులు, వన్య ప్రాణులు మొదలైన వాటి శరీరాల్లోనూ కనిపిస్తాయని సార్వత్రికంగా పరిశోధనలు చేసే శాస్త్రవేత్తలు చెపుతున్నమాట. వీటిపై ప్రయోగాలు చేసే శాస్త్ర పరిశోధకులు రసాయన కాలుష్యానికి గురి కాకుండా మిగిలిన ప్రాణికోటి అంటూ ఏదీ లేదని చెప్పుతున్నారు. ఇవి మారుమూల పర్వత ప్రాంతాలలోని కొలనులు, సరస్సులలోను, చేపల్లో, భూమి పొరల్లోని వాన పాముల్లో, పక్షుల గుడ్లల్లో, అంతెందుకు మనుష్యుల్లోనూ, వారి శరీరాల్లోనూ చేరాయి. ఇవి ఇప్పుడు మానవ దేహాలలో నిల్వలుగా మారాయి. ఈ రసాయనాలు తల్లి పాలు మొదలుకొని ఇంకా పుట్టని పిల్లల కణాలలోకి ప్రాకింది. ఇంతగా ఇది పెరగడానికి రసాయనిక పరిశ్రమలు పెరగడమేనని, కీటకాలను నాశనం చేసే రసాయనిక ధర్మాలు గల రసాయనాలు కృత్రిమంగా రసాయన పరిశ్రమలు ఉత్పత్తి చేస్తున్నాయని ఆమె పేర్కొంది. ఆమె అధ్యయనం వల్ల ప్రపంచానికి అనేక చేదు నిజాలు కటువైన వాస్తవాలు కూడా తెలిసొచ్చి అర్థశతాబ్ది కాలం గడిచింది. అయినా పరిస్థితులలో ఏ విధమైన మార్పు లేదు కదా అసలు ఈ రసాయన పరిశ్రమలనేవి రెండవ ప్రపంచ యుద్ధానికి పుట్టిన బిడ్డగా పేర్కొనటం పరిపాటి.



రాచెల్ కార్సన్

ఆనాడు భూమండలం ఎదుర్కొంటున్న ప్రకృతి, పర్యావరణ సమస్యలు, సంక్షోభాలకు మూలాలు ఈ కృత్రిమ రసాయనిక పదార్థ ఉత్పత్తిలో ఉందని అర్థం చేసుకోవాలి. మనిషి చేసే కార్యకలాపాల ద్వారా భూమిపై 'జీవం' భారీ ఎత్తున అంతరింపుకు గురవుతూ ఉంది. కొన్ని అధ్యయనాల అంచనా ప్రకారం సగటున రోజుకు ఒక వంద చొప్పున జీవజాతులు అంతరిస్తూ ఉన్నాయి. రానున్న కాలంలో ఈ అంతరింపుల వృద్ధిరేటు మరింత మరింతగా పెరిగే అవకాశం ఉంది. భూమి మీద ప్రాణాన్ని, జీవాన్ని కాపాడు సహజ వనరులైన గాలి, నీరు, భూమి కాలుష్యానికి గురవుతున్నాయి. క్షీణతను పొందుతూ ఉన్నాయి. మానవాళి వృద్ధి అంతకంతకు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతూ వస్తున్నది. రెండువేల సంవత్సరానికి ఆరు బిలియన్ల ప్రపంచ జనాభా ఉండగా 2010 నాటికి అదనంగా మరొక బిలియన్‌కి చేరింది. మరి 2021 నాటికి ప్రపంచ జనాభా కనీసంగానైనా బిలియన్ పెరిగి ఉంటుంది. ఈ లెక్కలు ఎందుకు పేర్కొనటమంటే వనరుల క్షీణత, తరిగిపోవటం అనేది పెరిగిన జనాభాను బట్టి అది మరి రెండింతలు మూడింతలు కావటం సహజమే కాదు, జనాభా పెరిగే కొద్దీ తరుగుదల, క్షీణతలు వృద్ధి పొందుతూ ఉంటాయి. 2021 ప్రపంచ జనాభా 7.9 బిలియన్లు ప్రపంచ వ్యాప్తంగా విష పదార్థాలు పోగుపడుతూ భవిషత్ తరాలను బాధించడానికి తయారుగా ఉన్నాయి. అడవులు, చిత్తడి నేలలు, పర్వతాలు, పచ్చిక బయళ్ళు వృద్ధి చేయక అతిగా వినియోగింపబడ్డాయి. ఓజోను పొర క్షీణత గ్రీన్‌హౌస్ వాయువుల ప్రభావం ఏదైతేనేం మానవ కార్యకలాపాలు భూగ్రహంమీద వాతావరణానికి హాని కారకంగా మారాయి.

మన సంస్కృతిలో ఉన్న ఒక ధోరణి ఏమంటే ఇటువంటి వన్నీ శాస్త్ర సంబంధ సమస్యలని, సాంకేతికమైనవో లేదా రాజకీయమైన